# Blood Donation

Our college NSS unit organized blood donation camp in association with Central GST and Ravi American cancer care hospital Vijayawada on 08-08-2024 at our college. Camp commenced at 9 a.m. 164 students and some staff members donated blood. NSS volunteers participated in the programme. Hospital doctor and staff supervised the camp. They appreciated the spirit of our students and motivated them to show the same in the future programme. Chairmen, Director, Principal, and other staff members attended the camp.














# 164 మంది రక్తదానం

ప్రజాశక్తి–ఉంగుటూరు

రక్తదానం ప్రాణదానంతో సమానమని తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం, జిఎస్‌టి, అమెరికన్ కేన్సర్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 164 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాల ఆధ్వర్యంలో రెండు పర్యాయాలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ప్రోత్సాహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసి రాం, సెంట్రల్ జిఎస్‌టి సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీహరి బాబు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

# రక్తదానంతో ప్రాణరక్షణ

• ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్



రక్తదాన శిబిరంను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

ఉంగుటూరు,ఆగష్టు 8 (ప్రభన్యూస్) : –ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయటం వల్ల వారి ప్రాణాలను కాపాడావచ్చని తేలప్రోలు ఉషారామ ఇంజి నీరిం గ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్ వి ప్రసాద్ అన్నారు. ఉంగు టూరు మండలం తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో గురు వారం రవి అమెరికన్ కేన్సర్ కేంఆస పత్రి, సెంట్ర ల్ జీఎస్‌టీ సంయుక్త సౌజన్యంతో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆద్వర్యం లో రక్తదాన శిభిరం నిర్వహిం చారు. ఈ శిభిరంలో 164 మంది విద్యార్థులు, అధ్యావ కులు పాల్గొని రక్త దానం చేశారు. రక్తదాన శిభిరంను సందర్శించిన కళాశాల ప్రిన్సి పా ల్ రక్తదాతల ను ఉద్దేశిం చి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని, రక్త దాన ం ఒక వరం లా భావించి చేయాల న్నారు. అత్యవసర సమయాల్లో అవసరమైన వారి కి రక్తాదానం చేయ డం వల్ల ప్రాణాలు కాపాడబడి వారి కుటుంబాలు రక్షించబడ తాయ న్నారు. సెం ట్ర ల్ జీఎస్టీ సూపరిం డెంట్ శ్రీనివాసమూర్తి,డాక్టర్ తులసీరామ్, ఎన్ఎన్ ఎస్ ప్రోగ్రా ం ఆఫీసర్ డాక్టర్ వీరవల్లి శ్రీహరిబాబు,ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

09/08/2024 | Krishna | Page : 12
Source : https://epaper.prabhanews.com

ABN ఆంధ్రజ్యోతి



## ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో..

**ఉంగుటూరు, ఆగస్టు 8:** రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతలా భావించాలని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ అన్నారు. విజయవాడ సెంట్రల్ జీఎస్టీ డివిజన్, అమెరికన్ క్యాన్సర్ కేర్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ విభాగం సహకారంతో గురువారం కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రమాదాల బారినపడిన ఎంతోమంది సకాలంలో రక్తం లభించక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని సూచించారు. ఒక వ్యక్తి ఇచ్చే యూనిట్ రక్తం, అత్యవసర పరిస్థితుల్లో వున్న ముగ్గురు వ్యక్తులకు పునర్జన్మను ప్రసాదిస్తుందన్నారు. రక్తదానం ఆవశ్యకతపై విద్యార్థుల్లో అవగాహన పెంచి, చైతన్యపరిచేందుకు ప్రతి ఏటా రెండుసార్లు కళాశాలలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో కళాశాలకు చెందిన 164మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ జీఎస్టీ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, క్యాన్సర్ కేర్ సెంటర్ వైద్యులు డాక్టర్ తులసీరామ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.హరి బాబు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.